# ధుమాలమ్మ ఓఘాయిత్యం

నాలుగు వేళ్లూ నోట్లోకి వెళ్లాలంటే చివరికి రెండు ముక్కలేనా నోట్లోలేకపోతే చిక్కగదా అనే నమ్మకంతో (ఆ నమ్మకం ఇప్పుడు కొంత మరమ్మతు చెయించాలి!) వెనక, నేను నగరంలో యథాశక్తి చదువు చెప్పుకుంటూ ఉండేవాణ్ణి. పరాయిగ్రామం అవడంచేత, అక్కడ ఒకరి మేడకొట్టు మాట్లాడుకుని, నేను ఒక్కణ్ణీ అందులో మకాంగా ఉండేవాణ్ణి. ఒంటెత్తుతనం నాకు అసహ్యం అయినా ఒంటరిగా ఉండడం ఇష్టం చొప్పున మామామకి ఆవూళ్లో ఏదో "వ్యవహారపు పని" ఉండి ఆ టైములో అక్కడికి ఓసారి వచ్చాడు. వచ్చి, సరే, నాకొట్లోనే బసచేశాడు. పూటకూళ్ల యింట్లోనే మేం మూతితుడుచుకునే వాళ్లం. రోజంతా అతను వ్యవహారం చూసుకుని నిశోయింతరవాత ఇల్లు వెతుక్కుంటూ వచ్చేవాడు. అందుచేత మేం కసిదీరా కబుర్లు చెప్పుగోడానికేనా వీలులేకపోయింది. ఒకనాడు పొద్దున్న స్నానాదికం అయింతరవాత అతను "మరి పనిపూర్తి అయింది, వెడతాన్రా," అన్నాడు. "సరేలే, మునిగి పోలేదు, ఉండవోయ్!" అన్నాను. అతను "అల్లా కాదురా!" అన్నాడు. "అక్షితే, మంచిమాట చేసుకుని, పదిగంటల రైల్లో కొట్టేద్దుగాన్లే" అని అతన్ని ఆపుచేశాను. నేను నా చిన్నకుర్చీమీద కూచున్నాను. అతను పెట్టె సర్దడం మానేసి పడక కుర్చీలో వెన్ను వాల్చాడు. "మళ్లీ ఎన్నాళ్లకో కలుసుకోడం, ఏమన్నా మాట్లాడుకో వచ్చని ఆగమన్నాను, మామా!" అన్నాను. అని కొంతసేపు మా సంసారపు గొడవలు స్మరించుగున్నాం. "ఏమిటో, ఇల్లానే ఉంటూంటుందిరా! ఏం జరగవలిసి ఉందో! కానీ!" దగ్గిరికి వచ్చాం.

అతను—సరేగాని, అన్నట్టు జ్ఞాపకం వచ్చింది, ఈ యింటావిడ పేరేమిటి?

నేను—ధుమాలమ్మగారు.

అ—నేను ఇందాకా నూతి దగ్గిరికి వెళ్లినప్పుడు, ధుమాలమ్మని చెయ్యిపట్టుగుని నూతికి ఎడంగా లాక్కెడుతున్నాడు, ఆవిడ ముగుడా? అంతే అయిఉంటుంది.

నే—నురే మామా. మామూలే. ఆయనపేరు సరప్ప. ఆవిడ నూతులో పడతానని బెదిరిస్తూన్నప్పుడల్లా ఆయన అల్లా బతిమాలుకుని ఆవిణ్ణి వెనక్కి లాక్కెడుతూంటాడట.

అ—కారణం?

నే—బ్రహ్మకి తెలియాలి. వాళ్లకి పడదుట. అనుదినం షష్టాష్టకం పోరు!

అ—ఆమాత్రం పడకపోడం, పోరూ, ఎక్కడ పడితే అక్కడే ఉంటాయి. ఇంట్లో పిల్ల ఒకర్తున్నట్టుంది, ఆ పిల్లెవరు? కూతురా?

నే—ఆవిడ పేరు మణెమ్మ. ఆవిడ ధుమాలమ్మగారి చెల్లెలి కూతురట. వీరు దగ్గిరికి తీసుకుని పెళ్లీ పేరంటం జరిపారు.

అ—అది సరప్పకి అట్టే ఇష్టం లేదేమో!

నే—లేదనే విన్నాను, నేను. తన తమ్ముడు కొడుకుని తమరు పెంచుగుని ఉండవలిసిందని ఆయన ఊహాట.

అ—ఇంకేం? ఆమాట ధుమాలమ్మకి కిట్టదన్న మాట!

నే—ఎల్లా కిట్టుతుంది, ఆస్తి ఆవిడ పేరనే ఉన్నప్పుడూ!

అ—సరప్ప కేవలం ధవ్వా అన్నమాట?

నే—నఖశిఖ పర్యంతం! అంచేత, తగాకాలూ తొకట్లూ చూసుగోడానికయితేం, పొలాలమీదికెళ్లి అయివేజీలూ అంబారాలూ నోల్లుకొని ఇంటో వేసుగో

డాని కయితేం, మంచి కయితేం, చెడ్డకయితేం వీధుల్లో పనీ ఇంట్లో పనీ అన్నీ ఆవిడ అహోరించుగో వలిసిం సేగాని, ఆయన పూచిక పుల్ల ఎత్త సాయితే కూడా లేదుట. అందుకనే, ఆయన్ని—శాస్త్రం చెప్పిన తీర వాయిగా—ఘుమాలమ్మ పెనిమిటి అంటే తప్ప ఎవ్వరూ ఎరగరు. అతనికి పొడుం పీల్చడంలో ఉండే రకాలు మాత్రం క్షుణ్ణంగా వచ్చుట. ఆరకాలన్నీ అతని మొహం మీదే చూడొచ్చు.

అ—పాపం! అమాయికుడు! రోజూ ఆవిణ్ణి బతిమాల్తాడే! రోజూ పడతాననేది ఎన్నటికీ పడదని ఎరగడు.

నే—నేనూ అదే చూస్తున్నాను, మామా. నాకు ఇక్కణ్ణించి నరోచోటికి చపాయిం చెయ్యాలని ఉంది. ఆవిడ నూతులో పడాలని అదుగో ఇదుగో అని ఆర్నెల్ల నించి పట్టుట. వెనక వీళ్లింట్లోనుయ్యి, పడడానికి ఎంత మాత్రం వీలైంది కాక పోబట్టి, అది పూడిపించేసి, ఆవిడ ఇప్పుడున్న నుయ్యి దింపించిందని పుకారు. నుయ్యి ఇరుకై పోయి మనిషి ప్రాణాలు మధ్య దార్లోనే పోతే, జలమరణపుణ్యం ప్రాప్తించదని ఆవిడ మతంట.

అ—వెనకటికి ఓ పూర్వసువాసిని తన ఆడపడుచు మీద కట్టుగా లేసుగొచ్చి, తమరి దొడ్లో ఉన్న వరనూతిలో దూకబోయి పైనే చిక్కడి ఊరుకుందిట—ఒత్తి పొడుం బిరడాలాగ. అప్పుడు, ఎండు కొబ్బరికాయ పెంకు బద్దల కొట్టినట్టు ఆ పైవరలన్నీ బద్దలు కొట్టి ఆవిణ్ణి విడిపించారట.

నే—వెనక, ఈవిడ, చలి అని కొన్నాళ్లూ, చట్టు బండలని కొన్నాళ్లూ, కాలు బెణికిందని కొంత కాలం, ముగుడు ఊళ్లో లేడని కొన్ని రోజులూ జాప్యం చేసిందిట గాని, ఈ మధ్య చాలామంది పరిచయులతో రూఢిగా పడతానని చెబుతోందిట. పైగా, ఎక్కడా చెప్పద్దని ప్రతీవాళ్లచేతా కేటాయింపుగా చేతులో చెయ్యి వెయించుకుని, ఊరందరితోనూ తనే చెప్పిందిట.

అ—అంతమంది పెద్దల దగ్గిర తనే చేసిన శపథం తను నిలబెట్టుగో లేకపోతే, మళ్లీ వెళ్లి వాళ్ల మొహం ఎల్లా చూడడం అని ఆవిడ భయం అయి ఉంటుంది అదీగాక, వాళ్లంతా తనని ఎంతమాత్రం స్త్రీత్వంగాని, మాటనిజాయితీగాని లేని వ్యక్తి కిందగట్టి తేలిక చేస్తారని ఆవిడ సంకల్పం బహుశా.

నే—ఏమో! ఆవిడ ఎప్పుడో ఓఘాయిత్యం చేస్తుందనుకుంటాను, మామా.

అ—నే అల్లా అనుకోను. ఆయన అల్లా వెనక్కి లాగుతూన్న కొద్దీ ఆవిడ అల్లా ముందుకి సాగుతూంటుంది. లాగుడు లేని సాగుడు ఉండదు, తెగసాగుడు అంతకన్నా ఉండదు. కొందరు కొందరు దెబ్బలాటల్లో, మధ్యవర్తులు ఆపు చేస్తూన్న కొద్దీ, ఎదరపార్టీ మీద ఎగురుతూంటారు—అవతల్నించి తగిలే దెబ్బలు ఎల్లానూ ఉండవని వాళ్లకి తెలుసును గనక. అయ్యా, తీర్చిన కొద్దీ అములు ఎక్కువ!

నే—నిజమేస్మీ. కొందరు రోగులు ఇంట్లో ఊరుకోమనేవాళ్లు ఉంటూన్న కొద్దీ మూలుగు అధికం చేస్తూంటారు.

అ—అంచేత, ఆవిణ్ణి ఎవరేనా నూతులోకి గెంటాలిగాని, ఆవిడ ఊరకదు; నాదీ పూచీ!

నే—(గడియారంకేసి చూసి) అబ్బో! తొమ్మిదింబావు! నువ్వు మరి ఆగనన్నావు! హోటలికి పోయి లంఖణం చెడగొడదాం నడు. పట్టుపంచ కట్టుకో! నేను కిందికెళ్లి కాళ్లు కడుక్కొస్తాను.

అని, లేచి, నేను అద్దం ఎదట కూచుని కొంచెం ఏదో అభినయించి, పైమీద రుమాలు వేసుకుని, మేడ మెట్లు ఓటి దిగి, రెండోదానిమీద పాదం పెట్టే సరికి, దభేలుమని ఊరంత శబ్దం అయింది. నాగుండె గుభేలుమంది. పడ్డది నేనా, మేడా అనిపించింది. ఒక్కక్షణం నేను నిశ్చేష్టుణ్ణయి పోయి (అప్పుడప్పుడే చెప్పుగున్న సంగతులు స్మరణకి రావడం వల్ల!), నిదానించి, వెనక్కి తిరిగి చూశాను. మామామ, “ఆవిడే గావును, మన సంభాషణ విన్లేదు కదా!” అన్నాడు. నేను గబగబా కిందికి దిగి దొడ్లోకి పరిగెట్టాను. “మా అమ్మ నూతులో

పడ్డదండోయ్, వెళ్లి పోయిందండోయ్!" అని చెప్పేస్తూ మహాలమ్మగారు ఎంతో ఇదిగా వాపోవడం, ఇటూ అటూ కంగారుగా నడవడం మొదలెట్టింది. నేనూ నూతి గగ్గిరికి వెళ్లేసరికి, అంతట్లో ఎల్లా తెలుస్తుందో, ఇసగేస్తే రాలకుండా హద్దులేని జనం పోగయ్యారు. అంతాకూడా నూతి గోడమీదవాలి నూతులోకి తొంగి చూస్తున్నారు. ఎక్కడా శబ్దం అన్నమాట లేదు. నూతులో పడ్డ ధుబాలమ్మగారు ఎల్లా కనిపిస్తుందో చూడాలని నాకూ అనిపించి, నేనుకూడా ఓ కుర్రాణ్ణి డబాయించి కాస్త సందు చేసుకుని, తలమాత్రం నూతిలోకి దూర్చి చూశాను. ఆవిడ మునిగి పోయింది, అక్కడక్కడ బుడగలు వస్తున్నాయి. నేను నాతల బయటికి ఊడలాక్కుని మామామ ఇంకా దిగలేదేమో అని చూస్తున్నాను. పక్కని మహాలమ్మ సరప్పగారూ ఒకర్ని ఒకరు నువ్వే అంటే నువ్వే అని చాలాదీనిగా అనుకుంటున్నారు. ఆపళంగా జనం అంతా ఏక కంఠంతో "ఆఁ" అన్నారు. అదేమిటో అని నేను మళ్లీ లోపలికి తలపెడితినిగదా, ఆవిడ తేలింది. వచ్చిన వాళ్లల్లో ఎవళ్లూ ఏమీ వెంట లేకుండా ఖరాగా చక్కా వచ్చారు—'సిరికిం చెప్పడు' లాగ. ఒకాయన పక్కనున్న పొట్లపాదుకోసం అల్లిన డొక్కనారతాడు ఊడలాగి ఆవిడికి అందించబోయాడు. ఆవిడ అవతలకొస పట్టుగోవాలని యత్నించింది గాని, తాడు పట్టుమీద లేకుండా కుక్కతోకలా అల్లాడ్డంవల్ల ఆవిడకి అదీ పట్టు దొరక్క ఆవిడ మళ్లీ మునిగిపోయింది. ఈలోపుగా ఆయన తాడుపైకి తోడుకుని దాని చివర ఓ ఇటికిబొంత కట్టి "ఈమాటు తేల్తే ఆవిడికి తాడుపట్టంనుతుంది" అంటూ మళ్లీ వేశాడు. వేయన అన్నట్టుగానే ఆవిడ మళ్లీ తేలింది, జనం అంతా 'అదుగో' అని ఒక్కకేకేశారు. ఆవిడికి తాడూ దొరికింది. "అమ్మయ్య" అనుకున్నారు అందరూను. కానైతేం, ఆవిడ కేవలం తను నీళ్లల్లోనే ఉండి ఆతాడు తను మాత్రంగా పట్టుగుంటే తీరిపోనా, దానికి వేళ్లాడ్డం మొదలెట్టిందిగావును, గబ్బిలం లాగ, ఆవెధవతాడు టుప్పుమని తెగనూనూ, ఆవిడ మళ్లీ యథాప్రకారం హారోహరని గంగాప్రవేశం అవనూనూ! ఇంతలో మామామ పట్టుబట్ట పింజెట్టి కట్టుగుని, తేను బట్టలారేసుగునే జనప నారతాడు ఊడదీసి చేత్తో పుచ్చుగుని వచ్చాడు.

నేను—ఇంతసేపాయె, ఎంజేస్తున్నావ్, మామా!

అతను—ఇంతసేపాయె, మీరు ఎంజేశారో అల్లాంటిదే!

అనుట్టుగా ఇందాకటి తాడేసినాయన, తనే శ్రమపడుతూన్నట్టు నలుగురూ అనుకోవాలని, మామామ చేతులోంచి ఆ జనపనారతాడు దొరకపుచ్చుకుని, ఓకొస పట్టుకుని, ఆతాడుచుట్ట చుట్టపళంగా నూతులో వేశాడు. సగ్గా ఆసమయానికి ఆవిడపైకి తేల మేకాక, తాడుచుట్టవెళ్లి ఆవిడకంఠానికి పడింది. అప్పుడు ఆతాడు పట్టుకుని, ఆవిడ, "అబ్బబ్బబ్బ" అంది. నూతులోంచి వస్తూన్నధ్వనేమో, అది ఘోరం ఎల్లా ఉందీ, గ్రామఫోనులో "హాహాహాహా" అనే నవ్వుప్లేటులా ఉందంటే నమ్మండి, అంతే దాంతోటి, ఆవిడ గ్రామఫోనుకి రికార్డులు ఇవ్వకుండానే, ఇవ్వకపోడంలో ఉండే అపకీర్తి ఆవిడికి తొలిగిపోయింది. "వేళ్లు పట్లొదుల్తున్నాయండోయ్, ఇక నేను ఆగలేను, ఈ వేసినతాడే నా గట్టిదే నా కాస్తంత!" అని ఆవిడ అరిచింది. ఏమిటి అంటే ఏమిటి ధరి అన్నారు కొందరు. ఇంతలో ఒకసూక్ష్మబుద్ధి నూతులో ఒక పక్కని పైనించి కిందికి కొంతకొంత ఎడంగా మెట్లుండడం కనిపెట్టి, అల్లాంటి మెట్టుమరోటి నీటిమట్టానికి కిందకూడా ఉండితీరుతుందని ఊహించి, తాడేసినాయన చేతులోంచి కొస ఊచిపుచ్చుగుని, మెల్లిగా తను ఆమెట్లున్న పక్కకి జరిగి ఆవిణ్ణి అక్కడికి జేర్చాడు. అప్పుడావిడికి ఆమెట్టు, పాదానికి గోచరించి, ఆవిడ దానిమీద చాలాబరువు ఆనేటట్టు ఓపాదం మోపి నుంచుని, తూలిపోకుండా మాత్రం తాడుపట్టుగుంది. జనానికి మనస్సు కొంతకొంత కుదుటపడింది. ఇహ నావిడ పెల్లగిలి పైకి రావడం మాట!

ఒకడు—ఇప్పుడు లోపలికి ఓకుర్చీ పంపిస్తే!

ఇంకోడు—ఏడిసినట్టే ఉంది, ఆవిడ అందులో కూర్చోడం ఎల్లా!

మరోడు—ఓ మేనాలాంటివిది దింపితే!

నేను—మీ పుణ్యమాయిరి, నిమ్మళంగా మాట్లా డండి.

తాడేసినాయన—ఆవిడ పున్యస్త్రీ గనక జుట్టుకి గాలంవేస్తే! ప్రాణందక్కేటప్పుడు కాస్త గీసుకుపోవ డం లెఖ్ఖాపత్రం ఏమిటన్నాను!

మెట్లుచూసినాయన—నిచ్చెన దింపాలండీ! తెలి యకండా చెబుతారేం?

సరప్ప—(సనుకుడా నూతులో తలెట్టి) నీకు పిచ్చి కోపంగాని, నేనుమాత్రం ఏమన్నానే! నిచ్చె సేస్తారు ఎకు్క చక్కగా.

ధు—మళ్లీ నా నెత్తిమీదికి నిచ్చెనో టెందుక య్యా? నిచ్చెనా నిరోదమూను! నేను ఛస్తానంటే చావ నియ్యరేం? బాబూ మీరంతా వెళ్లిపొండి. నేను ఊపిరం బలవంతంచేసుకుని ప్రాణం వొదులుతాను. మళ్లా మునుగు తాను. నాలుగుగుక్కలు తాగుతాను ఛస్తాను. తీరిపో తుంది.

స—(ఎడంచేతులో పొడుం వేసుకుంటూ) నిచ్చెన వెయ్యండీ! మహచక్కగా వస్తుంది పెళ్లికూతుర్లాగా!

ధు—ఓరి వీడి పెళ్లి పేలాలువేగా! వీడి మొహం తగలెట్టా! కాపురానికి వచ్చినప్పణ్ణించి చూస్తాను, ఏక కోత అంపకోత! పుస్తె ముడేసినప్పణ్ణించి చూస్తాను, ఏకతిట్లు వీడితిట్లు కేలబడ! నేపిచుగు తినేస్తున్నాడు మరీను! ఎన్నాళ్ళని ఎన్నాళ్లని! ఒకరోజా రొండురో జులా నా! మగుడైతే మాత్రం, వెధవనాగుడు! ఇంత అన్యాయమా! హవ్వ! ఒళ్లు మండుకొస్తుంది!

స—(చేతులో పొడుం యాసత్తూ కుడి గంధ్రం ద్వారా నే పీల్చి) నువ్వు నీళ్లల్లో ఉండే జ్యోతివే! కాని, ముగుణ్ణి తిడుతున్నావ్, అనుభవిస్తావ్ లే!

ధు—అయ్యా, వింటున్నారా! మగుడయేది, వారయేది, వీరయేది, నాది ఇంకోరిచేత మాటపడే ఘుటంకాము! మరే! చెప్పద్దూ! మావంశం అంతా మహ అభిమానం గలవంశం. అందులో నాకు మహరోషం. మంచికి మంచిదాన్నేగాని, ఆజ్ఞలూ అధికారాలూ నా దగ్గిర సాగవ్!

స—(సకిలించి, చప్పరించి) నీరోషం ఉకు్క రోషం! నాకు మల్లే ప్రపంచం అంతావచ్చి నీకు కైవా రం చేస్తారనుకున్నావేం?

ధు—వాడు మాట్లాడితే నేను మళ్లీ పడతా న్రా! ఇంకా నాజన్మెందుకర్రా!

మణెమ్మ—అమ్మోయ్!

ధు—ఓయ్! ఏం తల్లీ!

మ—మరేం,

ధు—ఊం

మ—నువ్వు చచ్చిపోనద్దేవ్! పోతే నాకు భయ మేవ్! (అని ఏడుస్తుంది.)

ధు—భయమా అమ్మా! మామ్మే! (అని ఏడు స్తుంది.)

మ—నువ్వుపోతే నేనూ పోతాను!

ధు—అమ్మా, అమ్మా! నేనదుకు ఒప్పుతానా? అందులో నువ్వు ఉత్తదానవా? నేను రొండు పాపాలు కుడా ఎక్కడ చుట్టుగోను మెడకి! అందుకోసమేనా వస్తాన్లే అమ్మా! చచ్చిపోన్లే ఏడవకు.

(అని తనలో) ఎదో ఇంతసుబ్భరంగా అయిన వాడికి వద్దామన్నా పిల్లేవొచ్చిందిగదా ఈపిల్లమూలం గానూ! నే లేకపోతే ఈవెఱ్ఱి బాగుల్ది బొత్తిగా బేజా రెత్తిపోతుందిగదా ఖర్మం!

ఈసరికి తాడూ నిచ్చెనా తెచ్చి, నిచ్చెన మెట్టుకి తాడు ముడేసి, నూతిమీదకి ఓ మూలం తెచ్చివేసి, దాని మీద ఇటో ఇద్దరూ అటో ఇద్దరూ పరాధ్యానం లేకుం డా పీఠం వేసింతరవాత, దానిమీంచి నిచ్చెన దింపారు. అప్పుడు మామాము మెట్లు చూసిన ఆయనతో "అయ్యా, తమరే ఆవిణ్ణి బ్రతికించారు గనక, పూర్తిగా ఉద్ధరిస్తే బాగుంటుంది" అన్నాడు. ఆయనా దిగడానికి చొక్కా గట్రాతీసి, బట్ట బిగించికట్టుకున్నాడు. అప్పుడు సరప్ప, తన పొడుంకాయకున్న బిరడా తిప్పుతూ.—

“సిగ్గూ శరం ఉండాలి. ఎదురుగుండా కొండంత మొగుడు, చుట్టూ బోలెడుజనం, పగలు, పరాయిస్త్రీ మీద చెయ్యి వెయ్యడానికి తయారవడమా! అంతులోనూ, నూతులో ఇరుకుగా ఉండకమానదు, జనం ఓరి కోరు తగలక మానరు! అదే చాలని తెగించేవాళ్లు కొందరూ! ఛీ!”అన్నాడు.

అందరికీ పోదామా అనిపించింది.

కాని, మామామ నాకేసి కన్నుగలిపి సరప్పగారి రెక్కపట్టుగుని, నాతో ‘పట్రా’ అన్నాడు. నాకూ స్ఫురించింది. మేం ఇద్దరం ఆయన్ని గంజీకావిడ్డేసి, ఎగరేసి, నూతులో వేళ్లాడుతూన్న నిచ్చెనమీద వాలించి, తాడొదిలేశాం. చూశాడు, “నువ్వేవెళ్లి తీసుకురావయ్యా ఆవిణ్ణీ!” అన్నాడు. నిచ్చెన బరబరా కిందికి వెళ్లింది. ఆవిడ మళ్లీ చెలరేగింది. “స్వర్గానికెళ్లినా, జన్మాంతరంలోనూ, వీడేంట్రా నాకూ! ఓ మూల కప్పలకీ వాటికీ హడిలి ఛస్తూంటే, ఈభూతాన్ని వొదలడం ఎందుకురా నామీదికీ! వేళ్లు కొంకర్లుపోయాయి, తాడట్టుకోలేను. మెట్టు మీదెట్టిన పాదం కొయ్యబారింది, నుంచోలేను. నాప్రాణాలు పోతున్నాయ్!” అంటూ కేకలేసింది. అయినా సరే, సరప్ప, ఆమాటలు వినిపించుకోక, ఆవిడ ఖాళీపాదం పట్టుగుని, ఆవిడ కిమ్మనకుండా ఊరుకోడం శుభసూచకం అనుకుని, ఆపాదం తీసికెళ్లి నెమ్మదిగా నిచ్చెనమెట్టు మీద పెట్టించి, అక్కడికి తనకి విజయం సిద్ధించిందనుకుని, తనో పెద్ద శృంగార నాయకుడైపోయినట్టు భ్రమించి, చిరునవ్వునవ్వి, “ఒసేవ్, జలక్రీడ విషయం పోల్చలన్నా, పాదగ్రహణం గురించి పోల్చాలన్నా, నాకు ఒక్కటే ఉపమానం స్ఫురణకొస్తోంది” అన్నాడు. మామామ “అమ్మ, అసాధ్యుడే ఈయనా!” అన్నాడు. ఈవ్యవధిలో ఆవిడ “వన్, టూ, త్రీ” అని ఊపుతీసుకుని, ఆయనవాక్యం పూర్తిచేసిన కాస్సేపటికి, కంచు చెడుగుడిలో మడమతాపు తిన్నట్టు, ఆయన మూతి మీద ఒక్కటిచ్చుగుంది. పాపం సరప్ప దెబ్బతోటి ఉండచుట్టుకుపోయి మూటల్లా నీళ్లల్లో పడ్డాడు. కొన్ని పళ్లు ఊడడంచేత కాబోలు నీళ్లు అక్కడక్కడ ఎరుపెక్కాయి. ‘హరి’ అన్నాను నేను. మామామ “జలక్రీడ రక్తికట్టిం”దన్నాడు. ఇంతలో సరప్ప తేప్పన తేలి, పైవాళ్లకి దణ్ణంపెట్టి, నిచ్చెన పట్టుగున్నాడు. ఇదో బ్రహ్మహత్యకుడా మనకెందుకని నిచ్చెనపైకి తోడెయ్యమన్నాం. సరప్పగారు ఆశీష్షూ గట్టున పడ్డాడు. మేం ఆయనతో మరి మాట్లాడలేదు. మెట్లు చూసి నాయన్ని మానిపించి, తాడేసినాయన తనే దిగాలనుకున్నాడు. కాని, మామామకి కూడా ఆయన స్వభావం కొంచెం తెలిసినట్లుంది, మెట్లుచూసి నాయన్నే దిగమని మళ్లీ ప్రార్థించాడు. ఆయన తనుపట్టుగున్న తాడుకొస మామామ చేతికిచ్చి, తను నిచ్చెన ఎక్కి కిందికి వెళ్లి “ధుమ్మలమ్మగారూ! మీకు దణ్ణం, మీసాటి ఏలోకంలోనూ లేరు, నే బాగా ఎరుగుదును. దయచేసి నిచ్చెన ఎక్కండి” అన్నాడు. “మీరంతగా పట్టుపడితే నేను ఏంజెప్పనూ! అల్లాగే! కాని, నిచ్చెనమెట్టు ఘట్టిదేనా? నన్నూ నిచ్చెన్నీకూడా ఈడవాలేమో, తాడు కాస్త జమిలిగా ఉండేది తేకపోయారూ!” అంది ఆవిడ. ఆయన, “ఫర్వాలేదు ఎక్కండీ!” అని, ఆవిడ ఎక్కిసిం తరవాత ఊరుకోక, “ఇంత తాప త్రయంగల ఘటానివి ఎందుకు పడాలమ్మ అసలూ” అని కాస్త పుల్ల విరుపుగా అన్నాడు. అక్కడితోటి, ఆవిడికి మళ్లీ పూని, ఉక్కురోషం బలిసి, “నాకు వణుకొస్తోందండోయ్! నేను ఆగలేనండోయ్! ఈనిచ్చెనకి మెట్లు ఏడేనండోయ్! అవి ఏడవటం నాకు అశుభం అండోయ్! నన్ను బతికుండగానే చావమన్నారటండోయ్!” అని గోల ప్రారంభించింది. నూతులో ఆయన “నువ్వేకాదు, అంతా అంతే. నోరుమూసుగోవమ్మ!” అన్నాడు. అని ఆవిడ వొదిలిపెట్టిన తాడట్టుగుని ఆవిడ ఇదివరకు నుంచున్నచోట తను నుంచున్నాడు. ఆవిడ గోల లెక్కచెయ్యక నలుగురైదుగురం కలిసి అమాంతంగా నిచ్చెన పైకి లాగబోయాం. ఆవిడకి కోపం మరీరెచ్చిపోయింది గావును, నిచ్చెన వొదిలిపెట్టి, తాటిపండు పడ్డట్టు మళ్లీ పడింది నీళ్లల్లో. లాగుతూన్న బరువు అథాత్తుగా తగ్గడంచేత, లాగేవాళ్లం మేం అంతా ఓడిమీద ఓడుపడ్డాం లంగలు చుట్టుగుని. “ఒస్, అదేమిట్రా” అని మామామ

మాకేసి చూసి జాలిపడుతూ తాడుకొస వొదిలెయ్యడం చేత, నూతులో మెట్టుమీద నుంచున్నాయన కూడా నీళ్లల్లో పడ్డాడు. అప్పుడు మేం లేచి, దులుపుకుని, నిచ్చెన మళ్లీ దింపి, రెండు తాళ్లు మళ్లీ వేసి, ఓ తాడట్టుకుని ఆయన్ని నిలబెట్టుకుని, రెండో తాడుతో ఆవిణ్ణి నిచ్చెనకి అంటగట్టబని కేకేశాం. పాపం ఆయన అల్లానే చేశాడు. నిచ్చెన ఎల్లాగైతేం, పైకి ఈడిచారు. కట్టువిప్పి ఆవిణ్ణి విడిపించారు. తక్షణం ఆవిడ సరప్ప దగ్గిరికెళ్లి "ఏకుకట్ల నిచ్చెనా, నువ్వు తెప్పించావ్, నీ తాడు తెగా!" అని ఓ తాడుచ్చుకుని అది తెగేట్టు కొట్టింది. సరప్ప కొంచెం పొడుం చేతులో విదుపుకుని, "అబ్బ! ఏమిటిదీ, ఊర్కో ఖేమా!" అని కాస్త కసురుగుని, పళ్లబాధచేత నోరు మూసుకున్నాడు.

అంతా చక్కాపోయారు. అక్కడికి పదకొండు గంటలయింది. మేం హోటలికివెళ్లి ప్రాశన చేశాం. ఆ సాయంత్రం మావాడు వాళ్ల ఊరు వెళ్లిపోయాడు. కొంత కాలానికి, ఘుమాలమ్మ నూతులో పడడానికి కారణం తెలిసిందా అని నాకు అతను ఉత్తరం రాశాడు. నేను దాసీదాన్ని కనుక్కుంటే చెప్పింది. ఆవిడ మామూలు కోపంలో ఉన్నప్పుడు ఆయన ఒక్కడే బతిమాలుకుంటాడట. విశేష కోపంలో పడ్డప్పుడు, కూతురు కూడా ఓ చెయ్యిపట్టుకుంటుందిట. ఆరోజున ఆవిడ నూతిగోడ మీంచి నూతులోకి వాలిఉండగా, కూతురు ఎడం చెయ్యీ, భర్త కుడిచెయ్యీ పట్టుకుని బతిమాల్తున్నార్ట. ఆవిడ, ఇద్దరు పట్టుగున్నప్పుడు చెయ్యవలిసిన హరామీ ఎంతెంతో అంతా చేస్తోందిట. ఆయనకి విసిగెత్తి "పోనీలే, ఇంతకంటే నన్ను చావమన్నావా యేమిటి?" అని అథాత్తుగా కుడిచెయ్యి వొదిలేశాట్ట. ఆవిడ, అజాగ్రత్తవల్ల నూతులోకి పిల్లి మంత్రంవేసిందిట. అందుకని, ఆవిడ పడాలని పడకపోయినా, పడాలని పడేవాళ్ల యశస్సు సునాయాసంగా సంపాదించడమేకాక, పరిచయులదగ్గిర అన్నమాటకి క్రియకనపరిచి, ఆత్మగౌరవం నిలబెట్టుకుందిట. ఈసంగతి నేను మావాడికి తెలియపరిచాను.

---

# శకుంతలా సమాశ్వాసరాగమాలిక

కవిభూషణ, కవిరాజ, శ్రీరాజా వత్సవాయ వేంకటనీలాద్రి రాజుగారు

శ్రీమతి, కాంతారసీమ నేల, వసింపు, మతిహిరణ్మయకుట్టిమాంగణముల
ననుభవింపుము, చతురబ్ధిపర్యంత సామ్రాజ్యవైభవము శ్యామాలలామ
నవమోహనాంగి, మానసములోపల నాటిపరిభవక్లేశంబు మరచిపొమ్ము
కట్టుదు యువరాజపట్టమీ బాలసింహేంద్రమర్దనుని సింహేంద్రమధ్య
పరవశంకరాభరణంబు ప్రాప్తమయిన - నాటనుండియు సంస్మరణంబు వొడమి
వేగుచుండఁగ, నీతోడి యోగమిపుడు గలిగె, కల్యాణిమద్భాగ్యములు ఫలించె.

---